

RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 298 | 26 మార్చి 2025 | వెల -1 | పేజీలు -8

## జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు

- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

మూడవ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు - కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

మూడవ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022-23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763



2

## విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

## మాట ఇచ్చినట్టుగానే మంచి పాలన అందిస్తున్నాం


# ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం

ప్రతీ అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి

జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు











2

## వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర ధ్వజం

## ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

అందుకే మంత్రి నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాలి

చంద్రబాబుగారు సీఎంగా ఉన్నప్పుడల్లా పేపర్ లీకేజీలు

చివరకు అర్థ వార్షిక పరీక్షల్లోనూ రాష్ట్రంలో లీకేజీల తంతే

ఇటీవల బీఈడీ పరీక్ష సెమిస్టర్ పేపర్ కూడా లీక్

తాడేపల్లి: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడల్లా పరీక్షల నిర్వహణ గందరగోళంగా ఉంటుందని, ప్రశ్నాపత్రాలు లీకవుతాయని, మాల్ ప్రాక్టీస్ ఉంటుందని గతంలో పలు సందర్భాల్లో రుజువైందని వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర గుర్తు చేశారు. ఈసారి కూడా చంద్రబాబుగారు సీఎం అయ్యాక గత పది నెలల పాలనలోనూ ఏ మార్పూ కనిపించడం లేదని ఆయన ప్రస్తావించారు. విద్యా శాఖకు సీఎం తనయుడు స్వయంగా మంత్రిగా ఉన్నా, వరసగా జరుగుతున్న పేపర్ లీకేజీల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో రవిచంద్ర ఆక్షేపించారు.

ప్రెస్‌మీట్‌లో రవిచంద్ర ఇంకా ఏం మాట్లాడారంటే..:



2

## ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎంగారి తపన

22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్

జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు

భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



2

## చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు

ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి

మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు

ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి





విజయవాడ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన

2

## పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

పొరుగు రాష్ట్రాల్లో కంటే ఏపీలో పెట్రో ధరలు ఎక్కువగా ఉన్నాయన్న షర్మిల

గతంలో 17 రూపాయలు తగ్గించాలని చంద్రబాబు డిమాండ్ చేశారని వెల్లడి

ఇప్పుడు అధికారంలో ఉన్నందున మాట నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్

అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒక మాట... అధికారపక్షంలో మరో మాట... గత 10 ఏళ్లుగా ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి... రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ



2

## ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్

నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేసే అవకాశం

తెలంగాణ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఏప్రిల్ 3న వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది. ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి




2

## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు: ప్రకటించిన నిర్మలా సీతారామన్

## రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక బిల్లు 2025పై చర్చ





ఢిల్లీ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి

ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి

2

# ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

అమరావతి,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే... దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి... రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

ప్రజా సంక్షేమం మీ బాధ్యత

సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి.

డీఎస్సీ మెగా నోటిఫికేషన్

ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

విజన్ మనకు ఒక డైరెక్షన్

స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి.

పాలనకు ప్రజామోదం ఉండాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. ఈ 9 నెలల్లో 3వ సారి కలెక్టర్లతో సమావేశం నిర్వహించుకుంటున్నాం. ప్రతి త్రైమాసికానికి ఒక సమావేశం పెట్టుకుని రాబోయే 3 నెలలు ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నాం. అధికార యంత్రాంగం ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించడానికి మీరు ప్రయత్నించాలి. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసమే జరిగింది. దీంతో ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమైంది. ఎన్నికల్లో కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ వచ్చింది. దీనికి కారణం విధ్వంస పాలనను ప్రజలు ఆమోదించలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు కూడా ఎక్కువగానే పెట్టుకున్నారు.

ఆదాయంతోనే సంక్షేమం సాధ్యం

సంక్షేమం, అభివృద్ధి, స్వపరిపాలన అనే మూల స్తంభాలపైనే సుపరిపాలన ఆధార ఉంటుంది. పేదరికం పోయి ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చాలి, వాటికి వడ్డీలు కట్టాలి.

చాలా హామీలు నెరవేర్చాం

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫించన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

అన్నా క్యాంటీన్‌లు సందర్శించండి

రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నాక్యాంటీన్‌లను సందర్శించాలి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపులు 10 శాతం కేటాయించాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేశాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నాం. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు సూచించాలి. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు.

2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి

పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

ప్రయాణం సాఫీగా సాగేలా రోడ్లు

గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థను ప్రక్షాళను చేశాం. రూ.4 వేల కోట్లతో 40 వేల పనులను పల్లె పండుగ కార్యక్రమం కింద ప్రారంభించాం. వాటర్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలి. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తాం. స్కూళ్లు తెరిచేలోపు అమ్మఒడి అందజేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు అందిస్తాం.

జీఎస్డీపీ పెరుగుదల తప్పనిసరి

విజన్ అమల్లో రాజకీయ ఒత్తిడిలు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించాం. జిల్లాల్లో సంపద సృష్టికి ఏం చేయగలుగుతారో ఆలోచించాలి. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతంది, తద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రూ.3.27 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపట్టాం. వచ్చే ఏడాదికి 15 శాతం తగ్గకుండా జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్‌లు కృషిచేయాలి. 2014-19 మధ్య 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే 2019-24 మధ్య 10.32 శాతానికి తగ్గింది. 2024-25 మధ్య 12.02 గ్రోత్‌రేట్ సాధించాం. 1 శాతం గ్రోత్ రేట్ పెరిగితే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల ఉంటే, 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది. స్వర్ణాంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం.

వ్యవసాయరంగంపైనా దృష్టి పెట్టాలి

ఏపీ అంటే ఒకప్పుడు అన్నపూర్ణగా పేరుంది. జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైన దృష్టి పెట్టాలి. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. హార్టికల్చర్‌కు సీమలో మంచి అవకాశాలు ఉన్నాయి. సీమలో ఇప్పుడు డెల్టా కంటే మంచి ఆదాయం వస్తోంది. అనంతపురం ఒకప్పుడు కరువు జిల్లాగా మారుతుంది అనుకున్నాం... కానీ హార్టికల్చర్, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో 5వ ఆర్థిక వ్యవస్థగా మారింది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ఎనర్జీ పరిశ్రమలు వస్తున్నాయి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం.

బకాయిలు అన్నీ వసూలు చేయాలి

జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదుల రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలి.

# ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

నాయుడు పేదలకు మేలు చేయాలని ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కరామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు.

లిప్రత్యేక డ్రైవ్‌లి

రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

లినేతన్నలకు ఇచ్చిన హామీల అమలులి

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు

రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువుగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పశుసంవర్ధక రంగం అధిక ఆదాయాన్ని అందిస్తూ, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందని, ఆ తర్వాత ఉద్యానవన, తయారీ రంగాలు ఉన్నాయని, ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

అధికారుల నిర్లక్ష్యం. అసమర్థ ప్రభుత్వం:

పదో తరగతి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పరీక్షలు మొదలైన నాటి నుంచి రాష్ట్రంలో పలుచోట్ల మాస్ కాపీయింగ్ జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నిన్న (సోమవారం) గణితం పరీక్ష ప్రారంభం కాక మునుపే వాట్సాప్‌లో ప్రశ్నాపత్రం దర్శనమిచ్చింది.

వైయస్ఆర్ కడప జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష జరుగుతుండగా ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసి వాట్సాప్‌లో వివేకానంద పాఠశాలకు పంపారు. పరీక్ష ప్రారంభం కాక ముందే ప్రైవేటు విద్యాసంస్థలకు పరీక్ష పేపర్లు చేరుతున్నాయంటే అధికారుల నిర్లక్ష్యం, పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేని స్థితిలో ఉన్నారని పదేపదే రుజువు అవుతూనే ఉంది. గతంలోనూ అర్ధవార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు కూడా ఇలాగే లీకై కలకలం రేపినా ప్రభుత్వం ఇంకా మేల్కొనలేదు. చివరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల జరిగిన బీఈడీ పరీక్షల మొదటి సెమిస్టర్ ప్రశ్నాపత్రం కూడా పరీక్ష ప్రారంభం కాక ముందే వాట్సాప్‌లో బయటకు వచ్చింది.

# పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

చేశారని షర్మిల మండిపడ్డారు.

"ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 109.60, డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో పెట్రోల్ రూ. 100.86, డీజిల్ రూ. 92.39బీ కర్ణాటకలో పెట్రోల్ రూ. 102.90, డీజిల్ రూ. 88.99బీ తెలంగాణలో పెట్రోల్ రూ. 107.46, డీజిల్ రూ. 95.70గా ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం, ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతోంది" అని షర్మిల వివరించారు.

చంద్రబాబు విపక్ష నేతగా ఉన్నప్పుడు లీటరుకు రూ. 17 తగ్గించాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని పెంచారని గుర్తు చేసింది. రెండు పార్టీలు కలిసి ప్రజల నుంచి రూ. 50 వేల కోట్లు వసూలు చేశాయని ఆరోపించారు.

"కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలి. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?

మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుందని తెలుస్తోంది. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి... బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం ఉంది. ఒకవేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.

## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు: ప్రకటించిన నిర్మలా

జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

# పరిశ్రమల కోసం 1000 ఎకరాలు

## నియోజకవర్గానికొక ఎంఎస్ఎంఈ పార్కు
## మెట్రో రైలు మొదటి దశ నిర్మాణానికి అవసరమైన భూమిని ఆరు నెలల్లో అప్పగిస్తాం
## జీవీఎంసీ పరిధిలో ఐదుచోట్ల వర్కింగ్ విమెన్ హాస్టళ్లు
## వచ్చే జూన్ నాటికి మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణం పూర్తి
## సీఎంకు నివేదిక ఇచ్చిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



విశాఖ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం వేయి ఎకరాలను గుర్తిస్తున్నామని, నగరానికి దగ్గరగా, రహదారి సౌకర్యం ఉన్న భూములనే ఎంపిక చేస్తామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అమరావతిలో మంగళ, బుధవారాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో సమావేశంలో జరగనున్న సమావేశాల్లో సమర్పించేందుకు జిల్లాకు సంబంధించి ఆయన ఒక నివేదిక రూపొందించారు. జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నదీ అందులో వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు పెడతామన్నారు. వాటికి ఏయూలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సహకరిస్తుందని, దీనివల్ల 300 స్టార్టప్‌లు, 1,800 మందికి నేరుగా ఉపాధి లభిస్తుందని అంచనా వేశారు. ఐఐఎం ఇంకుబేషన్, స్టార్టప్ హబ్‌లో 300 స్టార్టప్‌లకు సహకారం అందిస్తామన్నారు.

– పీఎం సూర్యఘర్ కింద 7,500 సోలార్ రూఫ్‌టాప్‌లు అమరుస్తున్నామన్నారు. ఆరింటిని మోడల్ సోలార్ గ్రామాలుగా మారుస్తామన్నారు. సుమారు 98 ఎకరాలలో 5 సోలార్ ప్లాంట్లను 9.47 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే మరో 100 ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. సీఎన్‌జీ అమ్మకాలు పెంచడానికి కొత్తగా 5 రిటైల్ అవుట్‌లెట్లు పెడతామన్నారు.

– మెట్రో రైలు మొదటి దశ నిర్మాణానికి అవసరమైన భూమిని ఆరు నెలల్లో అప్పగిస్తామని హామీ ఇచ్చారు.

– భోగాపురం విమానాశ్రయం ట్రాఫిక్‌ను తట్టుకోవడానికి 15 మాస్టర్ ప్లాన్ రహదారులను 72.82 కి.మీ. పొడవున రూ.392.89 కోట్లతో నిర్మించనున్నామని, వీటిని వచ్చే జూన్ నాటికి పూర్తిచేస్తామన్నారు.

– జీవీఎంసీ పరిధిలో పనిచేసే మహిళల కోసం ఐదు ప్రాంతాల్లో వర్కింగ్ విమెన్ హాస్టళ్లు నిర్మించే ఆలోచన ఉందన్నారు. వీటి ద్వారా 1,150 మందికి ఆశ్రయం లభిస్తుందన్నారు.

– మధురవాడ ప్రాంతంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థను రూ.643 కోట్లతో చేపట్టనున్నామని వెల్లడించారు.

– పరదేశిపాలెంలో కాలేజీ విద్యార్థినులకు రూ.70 లక్షలతో హాస్టల్ భవనం నిర్మిస్తామన్నారు.

– కేజీహెచ్ ఓపీ బ్లాక్, క్యాజువాలిటీని కోటి రూపాయలతో ఆధునీకరించనున్నట్టు పేర్కొన్నారు.

– త్వరలోనే విశాఖ పోర్టులో క్రూయిజ్ టూరిజం ప్రారంభం కానుందని, బీచ్‌లో హోప్ ఆన్, హోప్ ఆఫ్ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు.

## ప్రత్యేక డ్రగ్ డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటుచేయాలి
## సీపీ శంఖబ్రతబాగ్చి సూచన

విశాఖపట్నం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మత్తుమందులు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారి సంఖ్య పెరిగినందున, వారిని అందులో నుంచి బయటపడేసేందుకు ప్రత్యేక డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెకర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో గంజాయి వినియోగం పెరిగిపోతున్నందున డ్రగ్ డి అడిక్షన్ సెంటర్లను పెంచాలని కోరారు. దీనికి అనుబంధంగా సీపీ శంఖబ్రతబాగ్చి మాట్లాడుతూ అన్నింటికీ ఒకే విధమైన చికిత్స, కౌన్సెలింగ్ కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒక్కో డ్రగ్‌కు ఒక్కో రకమైన ట్రీట్‌మెంట్ అవసరమని, అలా చేస్తేనే ఉపయోగం ఉంటుంది కాబట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రాంతంలో ఏ డ్రగ్‌ను ఎక్కువగా వాడుతున్నారనే దానిపై సర్వే చేసి, మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తర్వాత ఎక్కడ ఎలాంటి డీ అడిక్షన్ సెంటర్ అవసరమైతే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు.

# మినీ రిజర్వాయర్లు నిర్మించాలి

## సీఎం చంద్రబాబును కలిసిన ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర. పక్కన పెదలబుడు సర్పంచ్ దాసుబాబు
## అరకులోయలో కొన్ని జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేయాలి
## ముఖ్యమంత్రికి ఆర్టీసీ రీజియన్ చైర్మన్ వినతి
## అమరావతిలో చంద్రబాబును కలిసిన దొన్నుదొర

అరకులోయ, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో గిరిజన రైతులు సాగు, తాగునీటి అవసరాల కోసం మినీ రిజర్వాయర్లను నిర్మించాలని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబునాయుడుని కలిసి విజ్ఞప్తి చేసినట్టు ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులతో కలిసి సోమవారం రాత్రి చంద్రబాబును అమరావతిలో కలిశారు.

రణజిల్లెడ, రక్తకండిలో మినీరిజర్వాయర్లు నిర్మిస్తే సాగు, తాగునీటి సమస్య తీరడంతోపాటు పర్యాటక ప్రదేశాలుగా మారతాయని ఆయన చెప్పారు. అరకులోయ, పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌ల విస్తరణకు, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు కేంద్రమైన అరకులోయలో కొన్ని జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో దత్తత తీసుకున్న పెదలబుడు పంచాయతీలో కొన్ని అభివృద్ధి పనులు అసంపూర్తిగా వున్నాయనిని, వాటిని పూర్తిచేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, పద్మాపురం మాజీ సర్పంచ్ లకోయి మహదేవ్, పెదబయలు మాజీ ఎంపీపీ కొండయ్య, తదితరులు వున్నారు.

ఆర్టీసీ ఎండీని కలిసిన దొన్నుదొర

ఏజెన్సీలో ఎత్తుపల్లాలు రోడ్లు, ఘాట్ మార్గాల్లో మలుపులు వుంటాయని, అందువల్ల మినీ బస్సులు నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కలిసి విజ్ఞప్తి చేసినట్టు దొన్నుదొర చెప్పారు. గిరిజన రైతులు పండించిన పంటలను మండల, జిల్లా కేంద్రాలకు, విశాఖలోని రైతు బజార్లకు తరలించేందుకు కార్గో బస్సులను అందుబాటులోకి తేవాలని కోరారు.



# ఉత్తరాంధ్ర పబ్లిక్‌రూల్ న్యూస్

## ఆలయం నిర్మాణంకు రూ. 50 వేలు విరాళం...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలో ఎం. కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సాయిబాబు ఆలయనిర్మాణంకు అదే గ్రామానికి చెందిన గుమ్మాల నాయుడు, లక్ష్మి దంపతులు రూ.50 వేలు రూపాయలు నగదును ఆదివారం సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు చేతులమీదిగా నిర్వాహకులు అందజేశారు. ఆలయం నిర్మాణం త్వరగతిన పూర్తి అవ్వడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విరాళాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల చిట్టిబాబు, మాజీ కోపరేటివ్ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెండి కుందులు విరాళం

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలోని ఎం. కోడూరు గ్రామంలో వెలసియున్న మోదమాంబ అమ్మవారికి పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామానికి చెందిన శ్రీ, శే డైనూరు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య సత్యవతి కుమారుడు గణేష్, లాస్య దంపతులు దీపారాధనుకు 300 గ్రాములు వెండి కుందులు ఆలయకమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవిరావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండం వెంకటరమణ, రాజేశ్వరి దంపతులు,ముమ్మిన ప్రవీణ్ అప్పాన రమణ, జొన్నపల్లి నాగరాజు, కలిమి శివ,గెంజి రాజేష్ కుమార్, రాయపురెడ్డి కొండలరావు, సేనాపతి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరాంజనేయ స్వామి తీర్ధం.

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




మండలంలోని ఎం.కోటపాడు, ఎంకెవల్లాపురం గ్రామ పరిధిలో ఉన్న వీరాంజనేయ స్వామి వారి తీర్థమహోత్సవంను ఉత్సవకమిటీ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం 2వేలుకు పై భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారుగా 15 పైగా బండ్లు పాల్గొన్నాయి. గెలిపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## హైదరాబాద్ 1.3 గ్రాముల గంజాయితో పట్టుబడని .మాడుగుల యువకులు....

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మాడుగుల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గంజాయితో పట్టుబడినట్లు పేస్ బుక్ చానల్స్లో చెక్కర్లు కొడుతున్నాయి. దీని ఆధారంగా గ్రామంలో పలువురిని ఆరా తీయగా చీపురవల్లి జగన్మోహన్,బుసాల అరుణ్కుమార్లు పేస్బుక్ వీడియోలో చూసి మాడుగులకు చెందిన యువకులేనని గుర్తించారు. వీరు విశాఖపట్నం నుంచి హైదరాబాద్కు గంజాయిని తీసుకువెళ్ళి కేపీహెచ్బీ స్టేషన్ పరిధిలో విక్రయిస్తుండగా ఎస్టీ ఎస్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుంచి రెండు సెల్ఫోన్లు, ఒక బైక్, ఒక కేజీ 375 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# ఒక కోటి ఐదు లక్షలతో రూపాయలతో వీరవరం నుండి భూపాలపట్నం రోడ్డు నిర్మాణం పనులు



కాకినాడ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కోట్లాది రూపాయలువెచ్చించి గ్రామీణ ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను గుర్తించి తారు రోడ్లుగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ఆరు నెలల నుండి గ్రామాల్లోని పనులు చేపట్టారు. ముందుగా వెట్ మిక్స్ రోడ్డు నిర్మాణం రెండు లేయర్లుగా నిర్మాణం చేపట్టి అనంతరం సింగల్ లేయర్ తో తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజవర్గంలో సుమారు 5 కోట్ల 65 లక్షలతో గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల పరిధిలో ఏడు రోడ్లను గుర్తించి ముందుగా అభివృద్ధి చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రోడ్లకు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా చేయడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జగ్గంపేట నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషితో మండలంలో ముందుగా సింహాద్రిపురం గ్రామానికి ఒక కోటి 25 లక్షలతో రోడ్డు నిర్మాణం,అలాగే కోటి ఐదులక్షలతో వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామానికి పోవు రోడ్డు నిర్మాణం, కొత్త కృష్ణవరం నుండి పాత కృష్టపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి 40 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు జగ్గంపేట పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్ తెలిపారు. ప్రస్తుతం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం పోవు రోడ్డు మొదటి లేయర్ మెటల్తో కలిపిన వేటుమిక్స్ తో రోడ్ నిర్మాణం జరుగుతున్నది. అది అయిన తర్వాత రెండో లేరు కూడా వేటమిక్స్ తో రోడ్డు నిర్మాణం జరుగుతుందని కూడా కూడా రోలింగ్ చేసి చివరగా సింగల్ లేరు తారు రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే సింహాద్రిపురం గ్రామానికి కూడా గ్రామంలో కొద్ది మేర సిమెంట్ రోడ్డు గ్రామం వెలుపల ప్రస్తుతం రెండు లేరు వెట్ మిక్స్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఈ రోడ్ నిర్మాణాలకు నిధులు కేటాయించడంపట్ల స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ లకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కంబాల శ్రీనివాసరావు సహకారంతో అంబేద్కర్ విగ్రహానికి షెడ్డు ఏర్పాటుకు చర్యలు

## గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు బాపన్న దొర

గండేపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారంతో గండేపల్లి మండలం ఎల్లమిల్లి గ్రామాలోని దళితవాడలో అంబేద్కర్ విగ్రహానికి రేకుల షెడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర తెలిపారు. ఎల్లమిల్లి గ్రామస్తులు మురారి వీర్రాజు ఆధ్వర్యంలో దళితులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని, విగ్రహానికి షెడ్డు లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తుందన్నారు. అంబేద్కర్ విగ్రహానికి షెడ్డు నిర్మించాలని కోరారు. స్పందించిన కంబాల శ్రీనివాసరావు షెడ్ ను ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ఆయన ఆదేశాల మేరకు మంగళవారం బీజేపీ గోకవరం మండలం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బీజేపీ గండేపల్లి మండల అధ్యక్షులు తోరాటి వెంకన్న, నాయకులు దాసరి దర్మ రాజు, ఎల్లమిల్లి గ్రామం వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి సందర్శించారు. అక్కడి దళితులు, గ్రామస్తులతో మాట్లాడి షెడ్ నిర్మిస్తామని వారికి తెలిపారు.. ఈ కార్యక్రమంలో దళితులు, గ్రామస్తులు. పాల్గొన్నారు..

# పుంగనూరు గంగమ్మ కు బోనాలు సమర్పించిన మండల ప్రజలు

రామసముద్రం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)







పుంగనూరు సుగుటూరు గంగమ్మ కు మండలంలోని పలు గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు, మంగళవారం నుండి బుధవారం వరకు ఆరుగురు గ్రామ దేవతలకు మహిళలు దీలు, బోనాలు మోసారు. అర్ధరాత్రి అమ్మవార్లకు పట్టుచీర,సారె, పసుపు, కుంకుమలతో అమ్మవారికి సమర్పించారు, తొలిపూజకు పుంగనూరు జమిందారులు, రాజకీయ ప్రముఖులు, స్థానికులు, స్థానికులు హాజరై అమ్మవారిని దర్శించుకొన్నారు, వేకువజామున నుండే అమ్మవారికి అభిషేకాలు జరిగాయి, మహిళలు, పురుషులు దీలు, బోనాలు మోసి మొక్కులు చెల్లించుకొన్నారు, ఆలయంవద్ద జంతుబలి ఇచ్చారు, ప్రతి ఇంట పచ్చటితోరణాలు, రంగు రంగుల ముగ్గులు వేసి అమ్మవారికి స్వాగతం పలికారు, జమిందారు ప్యాలెస్ పురవీధుల్లో విద్యుత్ దీపాలతో కలకలలాడాయి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పలురకాల పుష్పలతో రథంలో ఉంచి మేళతాళలతో, బాణాసంచాలు కాలుస్తూ ఊరేగింపు సాగింది,అమ్మవారిని దర్శించు కొన్నారు, అమ్మ వారిని ప్రముఖ రాజకీయ వేత్తలు, నాయకులు అమ్మ వారికి మొక్కులు చెల్లించారు.

# శ్రీ సహస్ర విద్యానికేతన్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ ఎడ్యుకేషన్ ఎగ్జామ్

గండేపల్లి( **వబ్లిక్ రూల్ ప్రతినిధి**)



గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర స్కూల్ ఆధ్వర్యంలో నేటి ఆధునిక కాలానికి తగినట్లుగా అదునాతనమైన విద్యను అందించుటతో పాటుగా విలువలతో కూడిన విద్యను అందరికీ చేరువ చేయాలి అని ఉద్దేశంతో

2020లో శ్రీ కాశీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ద్వారా స్థాపించబడిన విద్యాసంస్థ శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్

స్థాపించే సమయంలోనే శ్రీ సహస్ర విద్యానికేతన్ యాజమాన్యం వారు కొన్ని భవిష్యత్తు లక్ష్యాలను ఏర్పరుచుకున్నారు.

వాటిలో భాగంగానే 2025 సంవత్సరం నాటికి ప్రతి ఏటా 25 మంది విద్యార్థులకు సహస్ర ద్వారా ఉచిత విద్యను అందించాలి అనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అయితే స్కూలు ప్రారంభ సంవత్సరం నుండి కూడా సహస్ర విద్యార్థులకు స్మార్ట్ అనే కాంపిటీటీవ్ ఎగ్జామ్ ను నిర్వహించి.

ప్రతి నాలుగో క్లాస్ నుండి ఎగ్జామ్ లో ప్రధమ స్థానం పొందిన ఇద్దరకీ 10వ తరగతి వరకు వారికి ఉచితంగా ఆ విద్యా,రవాణా, యూనిఫామ్, బుక్స్ ఉచితంగా గా అందిస్తున్నారు.

ఈ విదంగా ప్రతి సంవత్సరం 13 మంది విద్యార్థులు ఇప్పటికీ సహస్రలో ఉచిత విద్యను పొందుతున్నారు అయితే ఈ ఉచిత విద్యను పొందే అవకాశం కేవలం సహస్ర విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయకుండా..

సమాజంలో మరింత మందికి ఈ అవకాశాన్ని అందించాలి అనే లక్ష్యంతో ఈ సంవత్సరం నుండి అనగా 2025 నుండి స్మార్ట్ అన్ కాంపిటీటీవ్ ఎగ్జామ్ ను మన ముందుకు తీసుకొచ్చింది శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్,

శ్రీ కాశి అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ సహస్ర విద్యానికేతన్ వారిచే నిర్వహించబోతున్నటువంటి ఎగ్జామ్

-ఈ స్మార్ట్ ఎగ్జామ్ పూర్తిగా కాంపిటిటివ్ మెథడ్ లో 4థ్ క్లాస్ అకాడమిక్ సిలబస్ ను బేస్ చేసుకుని 50 మార్కుల కి నిర్వహించడం జరుగుతుంది.

లిఈ స్మార్ట్ ఎగ్జామ్ రాయడానికి విద్యార్థికి కావలసిన అర్హతలు ఏమనగా....

-విద్యార్థులు తప్పనిసరిగా గవర్నమెంట్ స్కూల్లో చదివిన వారై ఉండాలి

4వ క్లాస్ పూర్తిచేసుకుని 5వ క్లాస్ కి రాబోతున్న వారై ఉండాలి.

విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం లక్ష రూపాయలకు మించరాదు.

ఈ ఎగ్జామ్ కి దరఖాస్తు చేసుకోవడానికి ఇచ్చిన గడువు లోపు అప్లికేషన్ ద్వారా అప్లై చెస్కోవాలి.

ఈ స్మార్ట్ ఎగ్జామ్ వల్ల ఉపయోగాలు..

ఎవరైతే ఈ పరీక్షలో మెరిట్ ని సాధించి ర్యాంకును పొందుతారో వారికి ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు అనగా ఆరు సంవత్సరాల పాటు పూర్తిగా ఉచిత విద్యను అందించుటలో భాగంగా తల్లి దండ్రులు ఎటువంటి పీజు చెల్లించవలసిన అవసరం లేకుండా శ్రీ సహస్ర స్కూల్ ద్వారా స్కూల్ పీజు వెహికల్ ఫీజు తో పాటుగా స్పాన్సర్స్ యొక్క సహాయ సహకారాలతో యూనిఫామ్ ఫీజు మరియు బుక్స్ ఫీజు చెల్లించడానికి శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్ నిర్ణయం తీసుకుంది. ఏప్రియల్ 24 వ తేదిన జరగబోవు ఈ స్మార్ట్ ఎగ్జామ్ కి మార్చ్ 21 నుండి ఏప్రియల్ 18 వరకు అర్హత ఉన్న విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చు..

# రాష్ట్ర టిడిపి మైనార్టీ నాయకులు పటాన్ ఖాదర్ ఖాన్ నిర్వహించిన.

# ఇఫ్తార్ విందుకు అనూహ్య స్పందన..

## ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరైన..

## ఎమ్మెల్యే షాజహాన్ భాష, తంబళ్లపల్లి నియోజకవర్గ.

## టిడిపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి.

### తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు.. శ్రీరామ్ చినబాబు,

### రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్..

**టిడిపి ముఖ్య నాయకులు..**

**మళ్లీ సీఎంగా నారా చంద్రబాబు నాయుడు అయినందుకు..**

**ఇఫ్తార్ విందు నిర్వహించినట్లు పటాన్ ఖాదర్ ఖాన్ వెల్లడి**

**ఐదు వేల మందికి ఇఫ్తార్ విందు ఇచ్చిన**

**టిడిపి మైనార్టీ నేత..**













మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ కార్యదర్శి, తాజ్ హోటల్ గ్రూప్స్ అధినేత పటాన్ ఖాదర్ ఖాన్ మంగళవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు అనూహ్య స్పందన వచ్చింది. మదనపల్లి పట్టణంలోని, ప్యారా నగర్, ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు సుమారు ఐదు వేల మందికి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ భాష,తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్. ఏ మస్తాన్, పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్య నాయకులకు పటాన్ ఖాదర్ ఖాన్ తన కార్యక్రమంలో తయారైన ఆహారాన్ని తినిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావాలన్నా కోరిక మేరకు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించినట్లు పటాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు. ఎంతో వైభవంగా ఇఫ్తార్ విందు నిర్వహించిన పటాన్ ఖాదర్ ఖాన్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాటకొండ మధుబాబు, యాలగిరి దొరస్వామి నాయుడు, మహబూబ్ ఖాన్, జెసిపి మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగి గ్రామంలో మురళిరాజు పర్యటన

## వైస్సార్సీపీ నాయకుడు దార నూకరాజు

## పరామర్శించిన మురళిరాజు

## ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్న మురళిరాజు

కాకినాడ జిల్లా ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




అమరావతి ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వైస్సార్సీపీ నాయుకుడు దార నూకరాజు చేతికి ఆపరేషన్ చేసి ప్లేట్లు తీయుంచుకోవడం జరిగింది వారిని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం 10,000 రూపాయలు చెక్కు అందచేసి కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని భరోసా కల్పించిన మురళి రాజు

ఈ కార్యక్రమంలో ముమ్మిడి వీరబాబు ,మిత్తన వీరబాబు , గంట గంగబాబు , ఉలిశెట్టి బుజ్జి , రామిశెట్టి దొరబాబు , గంట సత్యనారాయణ , గంట లచ్చుబాబు ,నార్లంక వెంకన్నబాబు ,రామకుర్తి తమ్మరావు ,తేలేటి శేఖర్ , సుంకర రాంబాబు , నాగేశ్వరరావు , శివాజీ , కోలా తాతబాబు , దెందుకూరి హరిరాజు ,పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు ,యాళ్ల ఏసు ,కోలా సూరిబాబు , దోమలంక బాబ్జి , మద్రి సుబ్బారావు , అంబటి గణేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మిట్స్ కళాశాలకు చెందిన 445 అధ్యాపకులు, విద్యార్థులకు..

## జాతీయస్థాయిలో జరిగిన ఎన్ పి టీ ఈ ఎల్ ఆన్ లైన్ పరీక్షల్లో..

## నిలిచిన టాపర్లు, కళాశాలకు ఏఏఏ రేటింగ్..

**అభినందనలు తెలిపిన కరెస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి**

**ప్రిన్సిపాల్ యువరాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల..**





మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్(మిట్స్) కళాశాల నందు 445 మంది అధ్యాపకులు,విద్యార్థులకు జాతీయ స్థాయిలో జరిగిన యెన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్ష లలో టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. జనవరి నుండి ఏప్రిల్, జూలై నుండి డిసెంబర్ 2024 సెషన్‌కు సంబంధించిన యెన్.పీ.టి.ఈ.ఎల్, స్వయం సంయుక్తముగా నిర్వహించిన ఈ ఆన్లైన్ పరీక్షలలో జాతీయ స్థాయిలో 80 శాతం పైగా మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు పేర్కొన్నారు. వీరి కృషి ఫలితంగా కళాశాలకు ఏ ఏ ఏ రేటింగ్ అందిందని తెలిపారు. యెన్.పీ.టి.ఈ.ఎల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐ.ఐ.టి లు, ఇతర సంస్థల్లో ఇంటర్న్షిప్‌లు మరియు ప్లేస్‌మెంట్‌లు కల్పిస్తున్నాయని, వాటిని సద్వినియోగించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. యెన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్ష లలో టాపర్లుగా నిలిచిన అధ్యాపకులు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు నగదు బహుమతులను అందజేశారు. ప్రతిభ ను కనపరిచిన అధ్యాపకులు, విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు, విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

# తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి..

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తోనే సాధ్యం..

**ప్రతిపల్లెకు తారు రోడ్లు, తాగు, సాగునీరు అందించారు.**

**12సబ్ స్టేషన్లు మంజూరు చేసి కరెంటు ఇచ్చారు..**

**సచివాలయం నిర్మాణం ద్వారా ప్రతి సమస్యను పరిష్కరించారు.**

**ద్వారకనాథ్ రెడ్డి పై టిడిపివి అర్ధ రహిత ఆరోపణలు..**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి హయంలోనే ఎన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ లు, నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె పట్టణంలోని బసినికొండ వద్ద ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురబలకోట ఎంపిపి భూదేవి, పిటిఎం ఎంపీపీ మహమ్మద్, పిటీఎం మండల కన్వీనర్ మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి జైసింహారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రేవతి లు మాట్లాడారు. 1952లో తంబళ్లపల్లె నియోజకవర్గం ఏర్పడిందన్నారు. ఆనాటి నుంచి 2019 వరకు ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పడడం, ద్వారకనాథ్ రెడ్డి ఎన్నిక కావడంతోనే తంబళ్లపల్లిలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ప్రతి పల్లెకు రోడ్డు, ప్రతి గ్రామానికి త్రాగునీరు, సాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేశారన్నారు. పాఠశాలలను ఆధునీకరించి నాణ్యమైన విద్య అందించారన్నారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సచివాలయం తంబళ్లపల్లె లోనే నిర్మితమైందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను పరుగులు పెట్టించడం జరిగిందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి అంటే 2019- 2024 మధ్య ద్వారకనాథ్ రెడ్డి హయాంలోని జరిగిందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు అవుతున్నా ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవన్నారు. ఏదో పచ్చ మీడియాను ముందర పెట్టుకొని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాట్లాడుతున్నారే తప్ప అభివృద్ధి అంటే ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. ఏ ఒక్క గ్రామానికి అయినా వెళ్లారా , ప్రజలను పలకరించారా, వారి సమస్యలను పట్టించుకున్నారా అని నిలదీశారు. కేవలం అధికారాలను భాగాలు చేసుకోవడంలోనే పదినెలలు గడిచిపోయాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి అంటే నే అభివృద్ధికి కేరాఫ్ చిరునామా అని నిరూపించారన్నారు. నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్లు ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా రూ. 650 కోట్లతో మంజూరు చేసిన హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను రద్దు చేశారని విమర్శించారు. ప్రతి గ్రామంలో ప్రతివ్యక్తిని పేరుపెట్టి పిలువగల ప్రజా బలమున్న నాయకుడు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అని గుర్తు చేస్తారు. ఇంకోసారి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఇలాంటి ఆరోపణల కన్నా అభివృద్ధి పై దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పద్మజారెడ్డి, కాల్వపల్లి మధుసూదన్ రెడ్డి, దండాల రవి చంద్రారెడ్డి, చౌదేశ్వర, చాంద్ బాషా, మహేష్, టంగుటూరి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## "ఇఫ్తార్" విందులో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి.

బిక్కవోలు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



బిక్కవోలు మండలం బలభద్రపురంలో మస్జీద్ - ఎ - మురద్ మసీద్ లో పవిత్ర "రంజాన్ మాసం" పురస్కారించుకొని దువా చేసి, "ఇఫ్తార్" విందులో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,బిక్కవోలు మండలకూటమి నాయకులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,మస్జీద్ - ఎ - మురద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో జ్యోతుల నెహ్రూను కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)



జగ్గంపేట, తిరుమల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ టీటీడీ బోర్డు సమావేశం నిమిత్తం గత మూడు రోజులుగా తిరుమలలో ఉన్నారు. మంగళవారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) శ్రీవారి దర్శనం నిమిత్తం తిరుమల చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో అన్నమయ్య గెస్ట్ హౌస్ లో సమావేశం అయ్యారు. టిటిడి బోర్డు సమావేశంలో తీసుకున్న తీర్మానాలు చాలా బాగున్నాయని వారు అన్నారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటానని కొండబాబు తెలియజేశారు

## సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న

**సీఎం చంద్రబాబుకు రైతులు,విద్యార్థులు కృతజ్ఞతలు..**

**మదనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు నాగూర్ వలి..**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





సూపర్ సిక్స్ పథకాల హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి సర్కార్ ను దిగ్విజయంగా ముందుకు సాగిస్తున్నారని మదనపల్లె పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే పెన్షన్ పెంపు,ఉచిత గ్యాస్ సిలిండర్లు,అన్న క్యాంటీన్ వంటి పథకాలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్నారు. అదేవిధంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే,2025లో తల్లికి వందనం కింద ఇంటిలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ. 20 వేలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తామని ప్రకటన జారీ చేయడం అటు రైతులు,ఇటు విద్యార్థుల తల్లిదండ్రులలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబులు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,అదే తరహాలో మదనపల్లె నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులను ఆదుకోవాలి..

**బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ డిమాండ్..**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**




బహుజన యువసేన బి వై ఎస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ ఫీజు రేయింబర్స్మెంట్ విద్యార్థులకు న్యాయం చేయాలని. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా గతంలో టిడిపి హయాంలో అనగా 2017 18 వ నూతన విద్యా సంవత్సరంలో ఫీజు రియంబర్స్మెంట్ కింద కాలేజీలో చేరిన విద్యార్థులకు వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీ రియంబర్స్మెంట్ను అర్ధాంతరంగా ఆపేశారని తెలిపారు ఫీజు చెల్లించే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో గత ఐదేళ్లుగా వేలాదిమంది పీజీ విద్యార్థులు తమ సర్టిఫికెట్లను కాలేజీల్లోనే వదిలేసారని గుర్తు చేశారు. దానివలన విద్యార్థులు తన నైపుణ్యంతో కంపెనీల్లో ఉద్యోగాలు తెచ్చుకున్న, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు రాకపోవడంతో సర్టిఫికెట్లను కాలేజీలనుండి తీసుకోలేక ఉద్యోగాలకు పోలేక చాలామంది నిరుద్యోగులుగా ఉండిపోవడం జరుగుతుందన్నారు.వారి జీవితాలు రోడ్డున పడిన పరిస్థితి ఈరోజు ఆంధ్రప్రదేశ్లో నెలకుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే, రియంబర్స్మెంట్ బకాయలు చెల్లించి విద్యార్థులను ఆదుకుంటామని చెప్పినవారు ఇప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని ఆగ్రహం చెందారు. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఫీజు డబ్బులు చెల్లించకుండా అర్దాంతరంగా ఆపేసిందన్నారు. దాని వల్ల కొంతమంది విద్యార్థులు తమకు ఉన్న ఆస్తులు అమ్మేసి విద్యను పూర్తి చేసి అప్పుల పాలు అయ్యారు. మరికొంతమంది మధ్యలోనే చదువులు ఆపేసి విదేశాల నుంచి ఇండ్లకు వచ్చేసారని చెప్పారు. విద్యార్థులకు తక్షణమే ఫీజు బకాయిలు చెల్లించి ఆయా విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని, ఎంతోమంది యువకులు వారి తల్లిదండ్రులు, గత ప్రభుత్వంలో వారికి జరిగిన నష్టం నుండి కాపాడుతారని నమ్మి ఓట్లు వేశారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, నష్టపోయిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలను కాపాడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కావున వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థుల సర్టిఫికెట్లను వారికి వచ్చేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి వై ఎస్ నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసులు, జిలాని భాష, ఆది, శశి కుమార్, జగదీష్,, వినయ్, భాను, శశి, దేవేష్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం

## రెండు రోజుల కలెక్టర్ల సదస్సు లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

## నిమ్మగడ్డి సాగుకు జిల్లా అనుకూలమని కలెక్టర్ వెల్లడి

పార్వతీపురం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. సచివాలయంలో రెండు రోజుల కలెక్టర్ల సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు. ఏజెన్సీలో మలేరియా నివారించాలని, సేంద్రియ పద్ధతిలో జీడి తదితర పంటలను సాగు చేయాలని సూచించారు. గిరిజన ఉత్పత్తుల పర్యవేక్షణకు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. నిమ్మగడ్డి సాగుకు జిల్లా అనుకూలమని తెలిపారు. రెండు వేల ఎకరాల్లో సాగుకు అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం వెయ్యి ఎకరాల్లో సాగుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దీనితో పాటు రైతులు అంతర పంటలు వేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చన్నారు. గిరిజన ప్రాంతాల్లో అనుకూలమైన ఇంటర్ గ్రాఫ్, కాఫీ సాగుపై దృష్టిసారించాలని కలెక్టర్‌కు సీఎం



చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ సదస్సులో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతలూరు నూకాంబిక ఉత్సవాలపై

## ఆర్డీవో పి.శ్రీకర్ సమీక్ష

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





చింతలూరు నూకాంబిక అమ్మవారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల సమష్టి కృషితో ఉత్సవాల ను విజయవంతం చేయాలని అన్నారు. మంగళ వారం అమ్మవారి ఉత్సవాలపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బం దులు రాకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. క్యూ లైన్‌లో మంచినీటి సదుపాయాలు, చంటి పిల్లలకు పాలు అందించే ఏర్పాట్లు చేయాలని దేవస్థానం ఈవో వుండవల్లి వీర్రాజుచౌదరికి సూచించారు. పోలీసు బందోబస్తు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ఆర్టీసీ సర్వీసులపై ఆయా శాఖల అధికారులతో ఆర్డీవో శ్రీకర్ చర్చించారు. సమావేంలో రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, తహశీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, ఎంపీడీవో ఎ.రాజు, ఎస్ఐ ఎం.అశోక్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఉత్సవాలపై ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆర్డీవోతో పాటు పలువురు అధికారులు ఆవిష్కరించారు.

# సింహాద్రి అప్పన్న సన్నిధిలో మంత్రి కందుల దుర్గేష్

## ఏప్రిల్ 30న జరిగే స్వామి చందనోత్సవం నాటికి ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

సింహాచలం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన సింహాచల శ్రీ వరాహ స్వామి అధ్యాత్మిక క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విశాఖ పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రసిద్ధ సింహాచలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా చేపడుతున్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ పర్యాటకాభివృద్ధికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండి మంచి సపోర్ట్ ఉందని తెలుపుతూ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు.సకాలంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నాణ్యత విషయంలో పొరపాట్లు దొర్లితే సహించేది లేదని హెచ్చరించారు. ఏప్రిల్ చివర్లో జరిగే చందనోత్సవం కార్యక్రమానికి క్యూ లైన్ పనులు, టాయిలెట్స్, బాత్ రూమ్స్ తదితర పనులు పూర్తి చేయగలిగితే భక్తుల తాకిడిని నియంత్రించవచ్చన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మే నాటికి పనులు పూర్తి చేసి భక్తులకు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.

గతంలో సింహాచలం దర్శనానికి వచ్చే భక్తులు కేవలం దర్శనం మాత్రమే చూసుకొని వెనుదిరిగేవారన్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలను చూసేందుకు అవసరమైన వసతులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం సింహాచలంకు వచ్చే భక్తులు దర్శనంతో పాటు నాలుగైదు రోజులు ఉండి చుట్టు ప్రక్కల ప్రదేశాలను చూసే విధంగా టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసి హోటల్స్, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.

విశాఖలో బీచ్, అడ్వెంచర్, ఎకో, క్రూయిజ్ టూరిజం ప్రక్రియలను పర్యాటకులు అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.లంబసింగిలో మంచి రిసార్ట్స్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. బొర్రా గుహలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. పదుల సంఖ్యలో థీమాటిక్ అప్రోచ్ లతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతమున్న ప్రసాద్ స్కీంలో క్యూ కాంప్లెక్స్, ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా బట్టలు మార్చుకునే గదులు,స్నానాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. వసతి కల్పన ఇందులో పొందుపరచలేదన్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన కెఫ్టేరియా ఉందన్నారు. భవిష్యత్ లో వేరే స్కీం లో వసతి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాద్ స్కీం నిధుల విషయంలో ప్రభుత్వాల మార్పుతో, పనుల ప్రదేశాల మార్పు వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. నిధుల రాక కోసం పనులు పూర్తి చేసినట్లుగా యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.



నిధుల విడుదలకు ఏ ఇబ్బందిలేదన్నారు. దశలవారీగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి స్వయంగా చెప్పినట్లుగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు.భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు.

లిప్రసాద్ స్కీం ద్వారా అన్నవరంలో అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి దుర్గేష్‌లి

ప్రసాద్ స్కీం క్రింద అన్నవరం పుణ్యక్షేత్రంలో కూడా పనులు జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి, అంకిత భావాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున సపోర్ట్ చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.ఏప్రిల్ నుండి నాలుగైదు ప్రధాన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో చేపట్టనున్నామన్నారు.

# వివోఏ ల ముందస్తు అరెస్ట్




యాదాద్రి భువనగిరి జిల్లా,ఆత్మకూర్,

గ్రామ సంఘం సహాయకుల(వివోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వివోఏ లను ఆత్మకూర్ (యం) పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు అరెస్ట్ చేయడం చేయడం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో వివోఏ ల సంఘం నాయకులు వేముల నర్సింహం, మొలుగురి శిరీష,తవిటి స్వప్న,పాశం శ్యామల ఉన్నారు.

# నేడు పుంగనూరులో జరిగే సుగుటూరు గంగమ్మ జాతరకు...

## బెంగళూరు నుండి హెలికాప్టర్ లో వస్తున్న టిడిపి యువనేత..

**ఆర్ వి టి బాబు( దొమ్మలపాటి నగేష్ బాబు)**

**సినీ హీరో సప్తగిరి ప్రసాద్ తో కలిసి**

**గంగమ్మ దర్శనం..**






పుంగనూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

**పుంగనూరు సుగుటూరు గంగమ్మ జాతరకు టిడిపి యువనేత దొమ్మలపాటి నగేష్ బాబు( ఆర్విటి బాబు) బెంగళూరు నుండి హెలికాప్టర్ లో బుధవారం వస్తున్నారు. బెంగళూరులో ఉదయం 10:30 గంటలకు బయలుదేరి, పుంగనూరుకు 11-15 నిమిషాలకు చేరుకుంటారు. మార్గమధ్యంలో సుగుటూరు గంగమ్మ అమ్మవారికి ఆకాశం నుండి ఆర్విటి బాబు పూలు చల్లి భక్తిని చాటుకోనున్నారు. పట్టణంలోని కొత్తఇండ్లు లోని నగేష్ బాబు ఇంటికి సమీపంలో హెలికాప్టర్ ను ల్యాండింగ్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ నుండి అన్ని అనుమతులు తీసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావాలన్న కోరిక మేరకు తన మొక్కును తీర్చుకోనున్నారు. జాతరకు విచ్చేసి అతిరథ మహారథులకు ఘన స్వాగతం పలుకుతూ పుంగనూరు పట్టణంలో ఆర్ వి టి బాబు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.సుగుటూరు గంగమ్మ జాతరను పురస్కరించుకొని 10 వేల మంది భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేయనున్నారు. సినీ హీరో సప్తగిరి ప్రసాద్ తో కలిసి ఆర్ వి టి బాబు సుగుటూరు గంగమ్మను దర్శించుకొనున్నారు.**

# నేడు,రేపు పుంగనూరు గంగజాతర

## భక్తుల పాలిట ఆరోగ్య వరప్రదాతగా పేరుగాంచిన పుంగనూరు గంగమ్మ జాతరను మంగళ, బుధవారాల్లో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి.

## సుగుటూరు గంగమ్మ


పుంగనూరు,

భక్తుల పాలిట ఆరోగ్య వరప్రదాతగా పేరుగాంచిన పుంగనూరు గంగమ్మ జాతరను మంగళ, బుధవారాల్లో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి.జమిందారీ వంశస్తుల ఆధ్వర్యంలో ఈ జాతరను ఏటా హోలీపండుగ అనంతరం ఉగాది పండుగకు ముందు వచ్చే మంగళవారం పుంగనూరుతో బాటు పరిసర 100 గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భారీగా ప్రజలు తరలివస్తారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ జాతరలో అన్ని మతాల వారూ పాల్గొంటారు. జాతర సందర్భంగా పుంగనూరులో ఆలయాలు, ఇళ్లు రంగులతో ముస్తాబయ్యాయి.సోమవారం మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు.జమీందార్లు సోమశేఖర్ చిక్కరాయులు, మల్లిఖార్జున చిక్కరాయులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మధుసూధన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు గంగమ్మ ఆలయం వద్ద పూజలు చేశారు.

# తాడేపల్లిగూడెంలో కళా వైభవం చాటేలా కృషి చేస్తా

## -ప్రభుత్వ విప్.ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







తాడేపల్లిగూడెంలో కళారంగాన్ని కళా వైభవాన్ని పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గీతా మందిరంలో ప్రముఖుల సత్కార కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళా రంగాన్ని ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. పేద కళాకారులను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కళాకారులను ఆదుకునేందుకు రంగస్థల సంక్షేమ సంఘం ప్రముఖులకు సత్కారాలు అందించి వారి ద్వారా అందించిన సాయాన్ని పేద కళాకారులకు అందించడం అభినందనీయమన్నారు. జబర్దస్త్ తో పాటు సినీ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జబర్దస్త్ అప్పారావు రంగస్థలం కళాకారుల కోసం రావడం అభినందనీయమన్నారు. నందమూరి సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబులు గ్రామం కోసం ఎంతో పాటు పడతారని వారి కోసం ఎప్పుడూ నా దగ్గరికి రాలేదని అలాంటి వారిని ఢిల్లీలో సత్కారం అందించడం, వారిని గుర్తించి రంగస్థలం కళాకారులు సత్కారం అందించడం ఎంతో మంచి విషయం అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ రంగస్థల కళాకారులు నిర్వహించే ఈ కార్యక్రమాలు అభినందనీయమని దాన్ని ముందుండి నడిపిస్తున్న నడిపిస్తున్న సూరంపూడి వెంకటరమణ సేవలు మరువలేని అన్నారు. నందమూరి కు చెందిన సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబులు రంగస్థల కళాకారుల అందించే సత్కారానికి అర్హులన్నారు. సినీ నటులు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ తాను 50 ఏళ్లుగా రంగస్థలం కళామ్మతల్లి సేవలో ఉన్నామని కళాకారులకు డబ్బులు ముఖ్యం కాదని చప్పట్లు అభినందనలు ముఖ్యమన్నారు. అలాంటి కళాకారులను ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి ఆర్థిక సత్కారం అందించే ఈ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమన్నారు. రంగస్థలం కరుణాకర్ల సంక్షేమ సంఘ అధ్యక్షులు సూరంపూడి వెంకటరమణ మాట్లాడుతూ తమకు మొదటి నుంచి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎన్నో సహాయ సహకారాలు అందించారని ప్రతినెల రంగస్థలం నిర్వాహనకు మూడు వేలుతో పాటు వేత కళాకారులకు పింఛన్లు కూడా వారు అనునిత్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగస్థలం కళాకారుల కార్యక్రమాల నిర్వహణకు ఆడిటోరియం నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రం అందించారు.

ఘనంగా సత్కారాలు... రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న నందమూరి సర్పంచ్ శనగన వరలక్ష్మీ రాంబాబు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి, సినీ నటులు జబర్దస్త్ అప్పారావుల చేతుల మీదుగా జనసత్కారం నిర్వహించారు. వారితోపాటు ఆర్టీసీ ఉద్యోగి విజయకుమార్ ఉద్యోగ సత్కారం పొందగా. జబర్దస్త్ అప్పారావు కళా సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా దాతలు అందించిన సొమ్మును ఆర్థిక సత్కార గ్రహీతకు అందించారు. ఈ సత్కార కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఏలూరు సత్యనారాయణమూర్తి, సర్పంచులు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, పీతల సత్యనారాయణ, మద్దుకూరి గంగాభవాని ధనరాజ్, బేతపూడి వెంకటేశ్వరరావు, నాయకులు మిద్దె కనకారావు, దాసరి కృష్ణవేణి, రంగస్థల కళాకారుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నృత్యభారతి కి 25,000 విరాళం అందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




ప్రభుత్వం నిర్వహించే రెడ్ క్రాస్ వంటి సేవా సంస్థలకు దీటుగా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ పనిచేస్తుందని పచ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ఏలూరు అభినయ నృత్య భారతి అభినయ కళాసమితికి 25,000 వేల రూపాయలు విరాళాన్ని మంగళవారం హనుమాన్ జంక్షన్ మానవత కార్యాలయంలో నృత్య భారతి నిర్వాహకులు దువ్వి హేమసుందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆలపాటి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ముందున్న కోటేశ్వరరావు మాస్టారు వ్యక్తిగతంగా కళామతల్లికి అందించిన ఈ సహాయం ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడపాటి జయరామ చంద్రరావు,పాబోలు గణేష్ బాబు,ఘంటా ఇందిరాదేవి, సత్యన్నారాయణ,వేగిరెడ్డి సూర్యానారాయణ,కూరేళ్ళ సుబ్బాచారి,చెక్కా సుబ్బారావు, జన్యావుల సత్యన్నారాయణ, సుబ్బారావు మాస్టారు, కొట్నాని కేశవరావు,వడ్డి రాజేశ్వరరావు , పి వి చలం, రేవిణిశెట్టి సూర్యానారాయణ ఇంకా హనుమాన్ జంక్షన్ మానవతా కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# నేడు తిరుపతి శాస్త్రి 153 వ జయంతి వేడుకలు

ఉండి:: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



తెలుగు సాహిత్యంలో నన్నయ, తిక్కన తర్వాత అంతటి ఖ్యాతి గడించిన మహనీయులు తిరుపతి వెంకట కవులు. వారిలో ఒకరైన దివాకర్ల తిరుపతి శాస్త్రి స్వగ్రామం ఉండి మండలం యండగండి లో తిరుపతి శాస్త్రి 153 వ జయంతి ఉత్సవాలు ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు యండగండి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు యండగండి శాఖా గ్రంథాలయం చదవరుల సంఘం ప్రకటించింది. జెండాపై కపిరాజు, అలుగుటయే ఎరుంగని, చెల్లియో చెల్లకు వంటి పద్యాలు పామరులకు సైతం పరవశించిపోయేలా సాహిత్యాన్ని అందించిన మహనీయులు తిరుపతి వెంకట కవులు. సాహిత్యం అనేది సామాన్యుడి హృదయాన్ని స్పందించేలా ఉంటేనే అది ప్రజల వద్దకు చేరుతుందని నమ్మే మహనీయులు తిరుపతి వెంకట కవుల అంతటి గొప్ప మహనీయులు యండగండిలో జన్మించటం తమ గ్రామ అదృష్టం అని ఆ గ్రామస్తులు అంటుంటారు. తిరుపతి శాస్త్రి తమ స్వగ్రామం అంటే ఎనలేని ప్రేమ వనపర్తి సంస్థానా దిశలను దర్శించుకోవడానికి వెళ్ళటం కేవలం తమ ప్రతిభ చాటుకోవడానికి తప్ప మరెందుకు కాదని చాటిచెప్పిన మహనీయులు తిరుపతి వెంకట కవులు. ఆ మహాకవి జ్ఞాపకార్థం యండగండి శాఖా గ్రంథాలయంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పెదనాన్న స్వర్గీయ చెరుకువాడ సూర్యనారాయణ రాజు తిరుపతి శాస్త్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఆనాడు ఎందరో మహనీయులు రాజకీయ ప్రముఖులు తిరుపతి శాస్త్రి విగ్రహాన్ని స్వయంగా మోసుకొని వెళ్లి శాఖా గ్రంథాలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేయటం తిరుపతి కవులపై ఎండగండి గ్రామం చూపుతున్న ప్రేమకు సాహితీ అభిమానులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరి వారసులైన ఆచార్య దివాకర్ల వెంకటావధాని విగ్రహాన్ని కూడా మాజీమంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు గ్రామంలో ఏర్పాటు చేయటం సాహితీ పుత్రులు దివాకర్ల కుటుంబం పై చెరుకువాడ కుటుంబం చూపుతున్న ప్రేమకు తార్కానంగా సాహితీ ప్రముఖులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు.

# ఉప్పులూరు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ఉండి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బి .సంధ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏడిఏ కె ఏ ఎస్ ఎస్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ రెండో వారం నుండి వరి కోతలు చేపట్టనున్న సందర్భముగా ఏప్రిల్ మొదటి వారంలో రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ధాన్యాన్ని అమ్ముకునే రైతులు వాట్సాప్ ద్వారా లింక్ చేసుకునే విధానంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. రైతులు మద్దతు ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులు తమ పొలాన్ని పరిశీలించి తెగుళ్లు, పురుగు ఉధృతిని గమనించి మందులు పిచికారి చేయాలని అనవసరంగా పంటలపై ఎటువంటి మందులు వాడవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఇన్ఫోనిటో - 2025 ఫెస్ట్.

భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



భీమవరం డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ మరియు సి ఎస్ ఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్ఫోనిటో ఫేస్ట్ కార్యక్రమం మంగళవారం ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం అంజన్ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా ఇన్ఫోనిటో ఫేస్ట్ గురించి కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వారి ప్రతిభ ప్రదర్శించడానికి నూతన సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన వేదిక అని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ మొదటి రోజు ప్రాజెక్టు ఎక్స్పో, పోస్టర్ ప్రజెంటేషన్, పేపర్ ప్రెజెంటేషన్, సెల్ఫ్ బి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రెండో రోజు విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ ప్రసాద్ ఎల్ బుజ్జి బాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధిపతులు, డీన్స్, టెక్ ఫస్ట్ సమన్వయకర్తలు, స్టూడెంట్స్ ,వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కొత్త మల్లవల్లిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ నెలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ కఠోర ఉపవాస దీక్ష చేసి నమాజ్ అనంతరం ఉపవాసాలను విరమిస్తారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి బాపులపాడు మండలం కొత్త మల్లవల్లి లోని ముస్లిం సోదరులకు సయ్యద్ కాలీషావలి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విందుకు ముఖ్య అతిధులుగా గన్నవరం శాసనసభ్యులవారి సోదరుడు యార్లగడ్డ సతీష్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ,స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచనేని సత్యప్రసాద్, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షకార్యదర్శులు దయాల రాజేశ్వరావు, పుట్టా సురేష్ తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మల్లవల్లి గ్రామ సీనియర్ నాయకులు యనమదల వెంకయ్యారావు, తూము రాధాకృష్ణమూర్తి, మాజీ ఎం.పి.టి.సి కోఆప్షన్ సభ్యులు షేక్ జాన్ బాషా, షేక్ మీర్జావలి, అక్కినేని కృష్ణాజి తదితరులతో పాటు మల్లవల్లి, కొత్త మల్లవల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం సీసాలు స్వాధీనం

## మహిళపై కేసు నమోదు

ఆకివీడు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆకివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో ఎక్సైజ్ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి పోతురాజు ఝాన్సీ రాణి భర్త ఆదాము అనే మహిళ వద్ద నుండి ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆకివీడు ఎక్సైజ్ సిఐ తెలియజేశారు. ఈ దాడుల్లో ఆకివీడు ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ఎం. శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని బెల్ట్ షాపులు సమాచారం తెలిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలి.

## డిప్యూటీ స్పీకర్ రఘురామ పిలుపు




ఉండి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక అండ్ సంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ బోడపాటి తేజస్వి తో కలిసి చిత్రకళ ఉత్సవ ప్రసారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి చిత్రకళ వీధికి తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అనేక కళారూపాలకు నిలయమని ఇలాంటి వేదికలను, కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కళాకారులను ప్రోత్సహించడానికి ఆయన స్వయంగా ఒక కళాఖండానికి బ్రష్ తో రంగులు అద్దడం జరిగింది. తాను ఎప్పుడూ కళా సమాజానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. అమరావతి చిత్రకళ వీధికి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మద్దతు తెలపడం, కళాకారులను ప్రోత్సహించడం పట్ల చైర్ పర్సన్ తేజస్వి మరియు కళాకారుల సమాజం రఘురామకృష్ణంరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర సచివాలయంలో 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం



భీమవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలు తీర్చడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

పెంటపాడు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే కోత దశకు వచ్చిన వరి పొలాలు 80 శాతం గింజలు గట్టిపడిన తరువాత కోత కోసి రెండు రోజులు పనలు ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చినా తరువాత రైతు సేవా కేంద్రాలకు రైతులు ధాన్యమును తీసుకురావాలని అన్నారు. పి ఎం డి ఎస్ నవధాన్యాలు సాగుకు సంబంధించి పచ్చి రొట్ట పైరు విత్తనాలును 10 కేజీలు ప్యాకెట్లు రూ.700/- లు చొప్పున రైతులకు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. రబీ సాగు కోత కోయక ముందు పచ్చి రొట్ట విత్తనాలను చిమ్మాలన్నారు. తద్వారా భూమి సారవంతంమై అభివృద్ధి చెంది కార్బన్ శాతం పెరిగి పంట దిగుబడి బాగా వస్తుంది అన్నారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి రైతులు పలు సమస్యలను వివరించారు. చిరిగిన గోనే సంచులు ఎక్కువగా వస్తున్నయని వాటి వల్ల ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులు వద్ద నుండి వచ్చే సంచులకు నంబర్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన సంచులకు నెంబర్లు ఇవ్వడం వలన వాటి స్థానంలో తిరిగి కొత్త సంచులను తీసుకోవటం జరుగుతుందని అన్నారు. పెంటపాడులో ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముదునూరుపాడు గ్రామం వద్ద రైతులు కోసిన వరి పొలాలు ఎక్సెల్ పది రకం ధాన్యమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. సందర్భంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని అన్ని రకముల ధాన్యమును కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, ఏవో కె.పార్ధసారథి, తహశీల్దార్ సీతారత్నం, ఎంపిడిఓ, ఎం ఎల్ ఓ రవి, గ్రామ సర్పంచ్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కె.వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు ఎం.సూర్యచంద్రరావు, బాబు, ధనరాజ్, రైతులు తదితరులు

# జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన పుట్టగుంట సతీష్ కుమార్

హనుమాన్ జంక్షన్: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనునిత్యం వార్తా సేకరణలో నిమగ్నం అయిన జర్నలిస్టులు స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ , విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ పేర్కొన్నారు.హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. పోస్టల్ డిపార్ట్ మెంట్, నివియాబూపా ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం లభిస్తుంది. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీమా పత్రాలను పంపిణీ చేసారు.విలేఖరులకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఆపద సమయంలో నేనున్నాను అని భరోసా ఇస్తున్నారని ఈ సందర్భంగా పుట్టగుంటను పలువురు జర్నలిస్టులు కొనియాడారు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘం నాయకులు , లయన్ తాడి రంగారావు, అక్కినేని ఫణి, మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, రెడ్డి రఘుబాబు, కొమ్మూరు పవన్, తవ్వా కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు,

# పెద్ద ఎత్తున చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు

## బిర్లాభవన్ సెంటర్లో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే,



**బడేటి చంటి,నగర మేయర్ షేక్ నూర్జహాన్ ను స్వాగతం పలుకుతున్న మాజీ కార్పొరేటర్ మారం అను, తోకల రాజేష్ బాబు, బంగారు షాపు యజమానులు నాగేశ్వరరావు, శ్రీనివాస్ రాజు తదితరు నాయకులు.**

ఏలూరు, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఎండలు తీవ్రమవుతోన్న సమయంలో పాదచారులు, వాహనదారుల సేదతీర్చేందుకు పెద్ద ఎత్తున చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు పేర్కొన్నారు. ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్, బిర్లాభవన్ సెంటర్‌లలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి ఆరంభంలోనే ఎండలు తీవ్రరూపం దాల్చాయన్నారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 7 ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో 1టౌన్ ప్రాంతంలోని బిర్లాభవన్ సెంటర్‌లో ఒకటి, 2టౌన్ ప్రాంతంలోని ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని పోలీస్టేషన్ సమీపంలో ఒకటి మొత్తం రెండు చలివేంద్రాలను ప్రారంభించామన్నారు. అంతేకాకుండా ప్రజల వేసవి దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం అభినందనీయమని ప్రశంసించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలోని ప్రధాన ప్రాంతాలతో పాటూ, రద్దీ ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, కార్పొరేషన్ కమిషనర్ ఏ. భానుప్రతాప్, ఎంఈ సురేంద్రబాబు, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ వంకదారు ప్రవీణ్ కుమార్, నాయకులు వందనాల శ్రీనివాస్, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, గూడూరి దుర్గాప్రసాద్, మారం అను, రాజా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యేలు

## -బొలిశెట్టిశ్రీనివాస్,మద్దిపాటివెంకటరాజు



తాడేపల్లి గూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తాడేపల్లిగూడెం 1వ వార్డులో ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ?1కోటీ 35 లక్షల వ్యయంతో దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగిందని...మనం నిజాయితీతో పనులు చేసేటప్పుడు దాతలు సహకరిస్తారని.. అందుకు ఇదే గొప్ప నిదర్శనమని, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని బొలిశెట్టి శ్రీనివాస్ . టెన్నిస్ కోర్టు ,షటిల్ కోర్టు , స్విమ్మింగ్ పూల్ ఇవన్నీ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాల్లోనే ఇవి ఏర్పాటు చేసుకోవడం, వీటిని నిర్మించుకుని ప్రజలకు అంకితం చేయాలనే ఉద్దేశంతో పనులు పూర్తి చేసి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ డెవలప్మెంట్లో భాగంగా ప్రజలు, దాతల సహకారంతో వీటన్నిటిని రెండు, మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకువస్తాము. ఇందులో జాతీయ స్థాయి వరకు గేమ్స్ అడే విధంగా వీటిని తీర్చిదిద్దుతున్నాము. అని తెలిపారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ. చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం తాడేపల్లిగూడెం. ఇండోర్ స్టేడియం నిర్మించాలన్నది తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కళ దుష్ట శక్తులు, తీవ్రవాదులు రావడం వల్ల అభివృద్ధి ఆగిపోయింది. చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో యువతీ, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి ఇండోర్ స్టేడియం నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. అన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.